ఎటుచూసినా.. గులాబీమయం

పార్టీ జెండాలు ఎగురవేసి.. ఎల్కతుర్తికి పయనమై..
రజత్సోవానికి వేలాదిగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
'జై తెలంగాణ' నినాదాలతో మారుమ్రోగిన రహదారులు

రజతోత్సవం వేళ పల్లె, పట్టణం.. ఎటుచూసినా గులాబీమయమైంది. దారులన్నీ వరంగల్‌కు మళ్లాయి. ఎంతో కాలానికి పల్లెల్లో పండుగ వాతావరణం కనిపించింది. బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పెనై ఉబికింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కనులారా చూడాలనే ఆతృత పార్టీ శ్రేణుల్లో కనిపించింది. అధినేత మాటలను చెవులారా వినాలనే ఆనందం అభిమానుల్లో ఉరకలేసింది. వరంగల్ సభకు వెళ్లేందుకు ఊరూరా పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పయనమై వెళ్లారు. ముందుగా పల్లెపల్లెనా బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ కేటాయించిన ప్రత్యేక వాహనాల్లో వరంగల్‌కు బయల్దేరి పోయారు. వాహనాల్లో ఉద్యమ పాటలను వింటూ ప్రయాణాన్ని ఎంజాయ్ చేశారు. దీంతో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పల్లెలన్నీ మరోమారు గులాబీ జెండాలతో గుబాళించాయి.
- నమస్తే నెట్‌వర్క్

కొత్తగూడెం: సభకు ర్యాలీగా పయనమైన మాజీ ఎమ్మెల్యే వనమా, కార్యకర్తలు

పాల్వంచ: తిలకం దిద్దుతున్న వనమా సతీమణి పద్మావతి

రామవరం: జెండావిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న కాపు సీతాలక్ష్మి నాయకులు

ఇల్లెందు: జెండావిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

దుమ్ముగూడెం: ఆర్టీసీ బస్సులో సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆళ్లపల్లి: సభకు వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

అన్నపురెడ్డిపల్లి: సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అశ్వారావుపేట రూరల్: గాండ్లగూడెంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న నాయకులు

చండ్రుగొండ: పార్టీ ఆవిర్భావ వేడుకలో నాయకులు

కొత్తగూడెం: ర్యాలీగా బయలుదేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

జూలూరుపాడు: బీఆర్ఎస్ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొత్తగూడెం టౌన్: నినాదాలు చేస్తున్న వనమా, నాయకులు

ములకలపల్లి: సభకు వెళుతున్న నాయకులు

రామవరం: బస్సులో వెళ్తున్న నాయకులు

లక్ష్మీదేవిపల్లి: ర్యాలీగా వెళ్తున్న గులాబీ శ్రేణులు

బూర్గంపహాడ్: సభకు వెళ్తూ నినాదాలు చేస్తున్న నాయకులు

మణుగూరు టౌన్: మాట్లాడుతున్న రేగా కాంతారావు

అశ్వాపురం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

బూర్గంపహాడ్: తాళ్లగొమ్మూరు గ్రామంలో..

టేకులపల్లి: జెండా ఊపి ప్రారంభిస్తున్న బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్

కరకగూడెం: జెండా ఎగురవేస్తున్న నాయకులు

పినపాక: సీతంపేటలోజెండా ఎగురవేస్తున్న నాయకులు

టేకులపల్లి: ఎల్కతుర్తి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

దమ్మపేట: సభకు బస్సులో వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మణుగూరు టౌన్: జెండావిష్కరిస్తున్న నాయకులు

అశ్వారావుపేట: నినాదాలు చేస్తున్న నాయకులు

అశ్వారావుపేట రూరల్: నినాదాలు చేస్తున్న నాయకులు

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, ఏప్రిల్ 27: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

కర్రెగుట్ట నుంచి సైనిక బలగాలను వెనక్కి రప్పించాలి

టేకులపల్లి, ఏప్రిల్ 27: కర్రెగుట్టను చుట్టుముట్టిన సైనిక బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలని, ఆదివాసీలపై హత్యాకాండను ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆదివారం టేకులపల్లిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, డీ.ప్రసాద్ మాట్లాడుతూ మూడు రోజులుగా ములుగు ప్రాంతంలో 200కిలో మీటర్లు విస్తరించి ఉన్న కర్రెగుట్టను 20వేలమంది సైనిక బలగాలు చుట్టుముట్టి జల్లెడ బడుతున్నారని అన్నారు. ఆదివాసీలను, మవోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్ల పేరున చంపివేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, మండల కార్యదర్శి తోటకూరి సతీశ్, న్యూడెమోక్రసీ నాయకులు బిచ్చ, ఐఎఫ్‌టీయూ నాయకులు బోడ మంచా, మేకల వినోద్, ఆటో వర్కర్స్ నాయకులు సురేశ్, మజ్జు, ప్రశాంత్ పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 27: బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన ఆమె మారు తండ్రిపై పోక్సో కేసు నమోదైంది. లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తెలిపిన వివరాలు... ఓ మహిళ, తన భర్త చనిపోవడంతో మరో వ్యక్తిని వివాహమాడింది. అప్పటికే ఆమెకు ఓ కూతురు(13) ఉంది. ఆమె హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నది. వేసవి సెలవులకు తల్లి వద్దకు వచ్చింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆ బాలికతో మారు తండ్రి అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ బాలిక భయపడి, తమ బంధువుల ఇంటికి వెళ్లింది. అక్కడి నుంచే తన తల్లికి విషయం వివరించి విలపించింది. ఆ తల్లి వెంటనే తన కుమార్తె వద్దకు వెళ్లి, ఆమెను తీసుకుని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. తన రెండోభర్తపై ఫిర్యాదు చేసింది. అతడిపై పోక్సో కేసును ఎస్సై రమణారెడ్డి నమోదు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బీఆర్ఎస్ జెండా దిమ్మె కబ్జా

- రాత్రికిరాత్రే తెల్లరంగు వేసిన కాంగ్రెస్ నాయకులు
- మండిపడుతున్న గులాబీ శ్రేణులు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వినాయకపురంలో ఘటన

వినాయకపురంలో శనివారం బీఆర్ఎస్ జెండా దిమ్మెకు వేసిన గులాబీ రంగు

ఆదివారం కాంగ్రెస్ నాయకులు తెల్ల రంగు వేసిన బీఆర్ఎస్ జెండా దిమ్మె

అశ్వారావుపేట, ఏప్రిల్ 27 : కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్ జెండా దిమ్మెను కబ్జా చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేతల తీరుపై గులాబీ శ్రేణులతోపాటు స్థానికులు మండిపడుతున్నారు. వివరాల్లోకెళ్తే... బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణ కోసం పార్టీ దిమ్మెను శనివారం రాత్రి బీఆర్ఎస్ నేత బిర్రం వెంకటేశ్వరరావు వినాయకపురంలో సిద్ధం చేశారు. ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించి హనుమ కొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభకు పయనమైయ్యేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కానీ ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత నల్లపు నరసింహారావు తన అనుచరులతో కలిసి రాత్రికి రాత్రే బీఆర్ఎస్ జెండా దిమ్మెను కబ్జా చేసి తెల్ల రంగు వేయించారు. ఆదివారం పొద్దునే పార్టీ జెండా ఆవిష్కరణకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు దిమ్మెకు తెల్ల రంగు వేసి ఉండటం చూసి అవాక్కైయ్యారు. దీనిపై ఆరా తీయగా కాంగ్రెస్ నేతలే ఈ పని చేశారని నిర్ధారించుకున్నారు. గత పదేళ్లుగా ఇదే జెండా దిమ్మె వద్ద అనేక పార్టీ కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పుడు కొందరు కాంగ్రెస్ నేతలు తాము కట్టించామంటూ జెండా దిమ్మెను కబ్జా చేశారంటూ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పల మురళి, బిర్రం వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల చర్యలు సహేతుకం కాదని మండిపడ్డారు. ఈ దిమ్మె 2012లో అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్మించిదని, ఆ సమయంలో ఇప్పుడు అభ్యంతరం చెపుతున్న కాంగ్రెస్ నేతలు లేరని వివరించారు. తర్వాత వైసీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత బీఆర్ఎస్ జెండా దిమ్మెగానే పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దీనిపై నల్లపు నరసింహారావును 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా గతంలో జెండా దిమ్మెను తానే నిర్మించానని, స్థలం కూడా మా కుటుంబం పరిధిలో ఉందని, అందుకే అభ్యంతరం తెలిపినట్లు సమాధానం ఇచ్చాడు.

30 కిలోల గంజాయి పట్టివేత

ముగ్గురు వ్యక్తులు అరెస్ట్... లారీ స్వాధీనం

లారీతో పట్టుబడిన గంజాయి, నిందితులు

బూర్గంపహాడ్/ భద్రాచలం, ఏప్రిల్ 27: భద్రాచలం ఐటీసీ కంపెనీ పార్కింగ్ యార్డులో లారీ లోంచి 30 కిలోల గంజాయిని హైదరాబాద్‌కు చెందిన ఎస్‌టీఎఫ్‌బీ టీం ఎక్సైజ్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఐటీసీ పేపరు మిల్లు కోసం అవసరమైన ముడి సరుకు కర్రను తీసుకువస్తున్న లారీ డ్రైవర్ శివ ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువస్తున్న అర్జున్‌ను ఎక్కించుకుని భద్రాచలం తీసుకువచ్చాడు. సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్టీఎఫ్‌బీ టీం ఎస్సై నాగరాజు, సభ్యులు కలిసి ఐటీసీ పార్కింగ్ యార్డులో నిలిపి ఉన్న లారీని తనిఖీ చేయగా అందులో 30 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించామని ఎస్సై తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.15లక్షలు, సీజ్ చేసిన లారీ విలువ రూ.20లక్షలు ఉంటుందని తెలిపారు. డ్రైవర్ శివ, గంజాయి తీసుకువచ్చిన అర్జున్, మరో వ్యక్తి ప్రహ్లాద్‌ను, గంజాయి, లారీని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. గంజాయి పట్టుకున్న బృందాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి, టీం ఇన్‌చార్జ్ ప్రదీప్‌రావు అభినందించారు.

నేడు విద్యుత్ ప్రజావాణి

మణుగూరు టౌన్ , ఏప్రిల్ 27: మణుగూరు సబ్ స్టేషన్‌లో సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలు రాతపూర్వకంగా తెలపాలని కోరారు.

పర్ణశాల ఆలయంలో పూజలు

పర్ణశాల, ఏప్రిల్ 27: పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ ఉగ్రవాదం సమూలంగా నశించి దేశం, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పర్ణశాల దేవస్థాన మతపర, ఇతర ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం మూలవరులకు పంచామృతాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి అనీల్‌కుమార్, కాంపూడి కిరణ్‌కుమార్ చార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నలదీగల నర్సింహాచార్యులు, సిబ్బంది శివ, రాము, తులసి, శేఖర్, సురేశ్, రాఘవులు, నవీన్, రామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

దుమ్ముగూడెం, ఏప్రిల్ 27: మండలంలోని ములకపాడు క్రీడామైదానంలో నిర్వహించిన చరణ్ మెమోరియల్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టుకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం బహుమతులు అందజేశారు. యువత చెడుమార్గాలను వదిలి క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో లంకా అబ్బులు, అన్నెం సత్యాలు, మట్టా శివాజీ, శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు గిరిజన దర్బార్

భద్రాచలం, ఏప్రిల్ 27: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశమందిరంలో గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.

'భూభారతి'పై నేడు అవగాహన

దమ్మపేట రూరల్, ఏప్రిల్ 27: భూభారతి చట్టంపై మండలంలోని మల్లారం రైతు వేదికలో రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొంటారని తెలిపారు. రైతులంతా హాజరుకావాలని కోరారు.

ఉగ్ర దాడికి నిరసన

దమ్మపేట, ఏప్రిల్ 27: కాశ్మీర్‌లో ఉగ్రవాదులు మారణకాండ సాగించడాన్ని నిరసిస్తూ సీపీఐ శ్రేణులు ఆదివారం దమ్మపేటలో ప్రదర్శన నిర్వహించారు. మండల కార్యదర్శి సుంకిపాక ధర్మా, నాయకులు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ, లక్ష్మీనారాయణ, రాము, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలం: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న శాంతినగర్ కాలనీవాసులు

భద్రాచలం, ఏప్రిల్ 27: పట్టణంలోని శాంతినగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. తొలుత శాంతి గణపతి ఆలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు తిరిగి అక్కడి నుంచి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదం సమూలంగా నశించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని వక్తలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

రామవరంలో..

రామవరం: నిరసన తెలుపుతున్న క్రైస్తవులు

రామవరం, ఏప్రిల్ 27: ఉగ్రవాదుల దారుణ మారణకాండను ఖండిస్తూ క్రైస్తవులు ఆదివారం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. రుద్రంపూర్ సెయింట్ పీటర్ చర్చి పాస్టర్ బ్రదర్ అనీల్‌కుమార్, సెక్రటరీ రవి రత్నరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాలెంరాజు (సింగరేణి ఏరియా జీఎం), అజరయ్య, చాప్లిన్నాటి, ఆనంద్, సుశీల, హెబ్సిబా తదితరులు పాల్గొన్నారు.

30న సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా

మాట్లాడుతున్న షేక్ యాకుబ్ షావలి

టేకులపల్లి, ఏప్రిల్ 27: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం టేకులపల్లిలోని సింగరేణి హైటెక్ కాలనీ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద జనరల్ బాడీ సమావేశంలో నాయకులు మాట్లాడారు. మే డే లోపు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, కడుదుల వీరన్న, బానోత్ రాంసింగ్, జర్పుల సుందర్, నర్సింహారావు, పాయం వెంకన్న, నాగయ్య, మధార్, శివయ్య, ప్రసాద్, ఎర్రమ్మ, బాబు, సోమయ్య, షఫీ, మౌనిక, కౌసల్య పాల్గొన్నారు.

1 నుంచి ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు

ఆళ్ళపల్లి, ఏప్రిల్ 27: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మర్కోడు పంచాయతీ ఆశ్రమ బాలుర పాఠాశాలలో మే 1 నుంచి 31వ తేదీ వరకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని క్యాంప్ ఇన్‌చార్జి గోగ్గెల నర్సింహారావు, కొమరం ముత్తేష్ తెలిపారు. ఆసక్తి కలిగిన 6 నుంచి 14 సంవత్సరాల లోపు విద్యార్థులు మే 1 నుంచి 3వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవాలని వారికి వాలీబాల్‌లో శిక్షణ ఇస్తామన్నారు. పూర్తి వివరాలకు 6304758249, 8500440443ను సంప్రదించాలని కోరారు.